# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 13, 2012

13 వ శా. స. IX సమావేశం, వాల్యూం -- III నంబరు -- 6

శక సంవత్సరం – 1933, ఫాల్గుణం – 23

**TUESDAY, THE 13th MARCH, 2012**

**13 L.A. IX SESSION, VOL— III No. - 6**

**23 - Phalgun, 1933 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పి. కిష్టా రెడ్డి |
| | | శ్రీ జి. వెంకట శేషు |
| | | శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు |
| | | శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి |
| | | శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణ రావు |
| | | శ్రీ జి. వెంకటకృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్. ఎ. షఫీ |
| | | శ్రీ ఎం. విజయ రాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి. బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |

శ్రీ కె. రాజ్ కుమార్

శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి

శ్రీ ఎస్. రామ నరసింహం

చీఫ్ రిపోర్టర్ : శ్రీ బి.ప్రభాకర్ రావు

-------------

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

## అధికార నివేదిక

## ( 13వ శాసన సభ )

## (9వ సమావేశం : పద్దెనిమిదవ రోజు)

## మంగళవారం, మార్చి 13, 2012

## సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి
2. నక్షత్రపు గురుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
3. సభా కార్యక్రమం
4. సభా సమక్షంలో ఉంచిన పత్రము
5. సభా సమక్షంలో పెట్టిన పత్రము
6. సభా కార్యక్రమం
సుప్రీం కోర్టు నోటీసులిచ్చిన మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయుట గురించి
7. సభా కార్యక్రమం (కొనసాగింపు)
సుప్రీం కోర్టు నోటీసులిచ్చిన మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయుట గురించి

------------

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## మంగళవారం, మార్చి 13వ తేదీ , 2012

....

ఉ.9.00

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా కార్యక్రమం

### వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

MR.SPEAKER: I am in receipt of Adjournment Motions.

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ) ః ( మైకు లేకుండా ) సార్, 22 మంది సభ్యులతో సభ జరపడం ఏమిటి?

MR. SPEAKER: I welcome you in a new attire.

శ్రీ పి.కేశవ్ ః ( మైకు లేకుండా ) కోరం కూడా లేదు సార్.....

MR. SPEAKER: Leave it at that. I paid compliments to you. You don't listen to me. I welcome you in new attire. Please sit down.

I have received Adjournment Motions.

The Adjournment Motion given notice of by Sri M. Narasimhulu Garu and others regarding the alleged misuse of power by certain individuals in the Government is disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Mallesh Garu and others and Sri Julakanti Ranga Reddy Garu regarding the reported issue of notices by the Supreme Court of India is disallowed.

The Adjournment Motion given notice of by Sri E. Lakshiminarayana Garu regarding the need to discuss on distribution of Power is also disallowed. …

శ్రీ ఇ. లక్ష్మి నారాయణ (నిజామాబాదు – అర్బన్)ః ( మైకు లేకుండా ) సార్, ఒకవైపు మనం ఇక్కడ విద్యుత్ సరఫరా పరిస్థితిపైచర్చ జరుపుతుంటే మరో వైపు విద్యుత్ కోతలు పెరుగుతున్నాయి....

మిస్టర్ స్పీకర్ః చర్చ ఆ అంశంపైనే జరుగుతుంది కదా! ఏమైనా సలహాలు ఇవ్వదలచుకుంటే తప్పకుండా ఆ చర్చలో పాల్గొనండి.Leave it at that. Let us go on to Question Hour. Question No. 121(5008).

# నక్షత్రపు గురుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## గుంటూరులో కె.బి.ఆర్.స్టేడియం నిర్వహణ

**ప్రశ్న నెం.121(5008)**

సర్వశ్రీ షేక్ మస్తాన్‌వలి (గుంటూరు-తూర్పు), ఎమ్.ఉగ్ర నరసింహా రెడ్డి (కనిగిరి) - గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. జాతీయ క్రీడలకు ఆతిథ్య మిచ్చినట్టు గుంటూరులోని బ్రహ్మానంద రెడ్డి స్టేడియం అధ్వాన్న స్థితిలో వున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ. అయితే, అవసరమైన నిధులను విడుదల చేస్తూ స్టేడియంలో మౌలిక సదుపాయాలను సమకూర్చడానికి, క్రీడాకారులకు ప్రాథమిక సదుపాయాలను సమకూర్చడానికి తీసుకోదలచిన చర్యలేమిటి?

**సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి(శ్రీ వట్టి వసంత కుమార్) ః**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఆ దశలో తెలుగుదేశం పక్ష సభ్యులు "** • లబ్ది పొందింది ఎవరు? " " జీవోల జలక్ " "26 జీవోలు - ఆరు మంది మంత్రులు " "** మంత్రులను తొలగించాలి " అని రాసివున్న ప్లకార్డులు ప్రదర్శించారు. )

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు (నగరి) : ( మైకు లేకుండా ) సుప్రీం కోర్టు కూడా వారి మీద ఎంక్వయిరీ చేయమని చెప్పింది సార్.......

శ్రీ పి.కేశవ్ ః ( మైకు లేకుండా ) ఆ 26 జీవోలను సభలో పెట్టమనండి సార్ చర్చిద్దాం.....

శ్రీ డి.నరేంద్ర కుమార్ (పొన్నూరు) ః ( మైకు లేకుండా ) కళంకిత మంత్రులను తొలగించాలి సార్......

---

• Expunged as ordered by the Chair.

శ్రీ జూలకంటి రంగా రెడ్డి (మిర్యాలగూడ) ః ( మైకు లేకుండా) సార్, ఆ జీవోలను రహస్యంగా ఎందుకు వుంచారో సభలో చెప్పమనండి.....

( ఆ సందర్భంలో కొంత మంది తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి "అక్రమ జీవోలిచ్చిన ** మంత్రులను బర్తరఫ్ చేయాలి".."తప్పుడు జీవోలిచ్చిన ** మంత్రులను తొలగించాలి"..."26 అక్రమ జీవోలను ఎత్తివేయాలి"....... అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ః జిఏడి పద్దులపై జరిగే చర్చలో పాల్గొని తప్పకుండా ఈ అంశాల్ని చర్చించవచ్చు. అవకాశాలున్నాయి కదా మనం మాట్లాడడానికి? సభా సమయాన్ని ఎందుకు వృధా చేసుకోవడం? I am only giving you a Solution. Opportunity is there for you to talk.

(స్పీకర్ పోడియం వద్ద వున్న తెలుగు దేశం సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

SRI D. SRIDHAR BABU (Minister for Legislatory Affairs) : Sir, as a Legislative Affairs Minister, I am on my legs.

(INTERRUPTIONS)

MR. SPEAKER: He is a senior Member of the Assembly. He knows the Etiquette of the Assembly.

శ్రీ డి.శ్రీధర్ బాబుః అధ్యక్షా, నేను మీ ద్వారా వారికి చెబుతున్నదేమంటే ఈ రోజు నోటీసు వచ్చిందని ఆ అలిగేషన్ పైన సభను స్టాల్ చేసే ఉద్దేశంలో వున్నట్లున్నారు. నేను వారిని కోరుతున్నదేమంటే.... నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఏమి చెప్పారంటే నోటీసులో వున్న కంటెంట్ ఏమిటి? విచారణ తీరు ఏవిధంగా వుంటుంది? ఏ విధమైన చర్య తీసుకోవాలి? అనే విషయాల గురించి చెప్పడానికి ఆ నోటీసులోని కంటెంట్స్ ఈ రోజు వరకు రాష్ట్ర ప్రభుత్వానికి గాని, ఎవరికి గాని అందలేదు. అవి అందిన తరువాత ఏమి చేయాలన్నది ఆలోచించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇవ్వాళ వాళ్లు దీనిని కేవలం రాజకీయం చేయాలన్న ఉద్దేశంతో చేస్తున్న కార్యక్రమంలా కనపడుతున్నది. ఇంతకుమునుపు గౌరవ సభ్యులు లక్ష్మి నారాయణ గారు చెప్పారు. పవర్ సప్లై ఇష్యూ చర్చలో వుంది. రైతుల సమస్యలు కూడా వున్నాయి. వాటిపై జరిగే చర్చలో పాల్గొనండి. మీరిచ్చే సజెషన్స్ కూడా తీసుకుంటాం. ఈ రోజు రైతులకు సంబంధించి కాని, డొమెస్టిక్ యూజర్స్‌కు సంబంధించి కాని, కమర్షియల్ యూజర్స్‌కు సంబంధించి కాని ఏ విధమైన కార్యక్రమం చేస్తే విద్యుత్ పరంగా ఇబ్బంది లేకుండా వుండే కార్యక్రమం మేం చేస్తామని, అందులో మేం ముందుంటామని చెప్పినా కూడా ఏదో నోటీసులొచ్చాయని చెబుతున్నారు. ఆ నోటీసులు ఇంకా రాష్ట్ర ప్రభుత్వానికి అందలేదు. గౌరవ మంత్రులకు అందలేదు. కంటెంట్స్ ఏమిటో తెలియదు. ఇట్టి పరిస్థితుల్లో సభను స్టాల్ చేయడం న్యాయం కాదని కోరుతున్నాను. ఈ రోజున రైతులకు సంబంధించి విద్యుత్ పరంగా కాని, వ్యవసాయ

పరంగా కాని షార్ట్ డిస్కషన్ వుంది. రాబోయే రోజుల్లో ఇంకా వారం, పది రోజుల పైగా మనం అసెంబ్లీ సమావేశాలను నడిపించుకోవలసిన అవసరమున్నది. మేం కోరుతున్నాం. సర్, I am on my legs as a Legislative Affairs Minister. I have every right to seek your permission to intervene and dispel whatever objections they have. సర్, ఈ విధమైన అలిగేషన్స్ ప్రతిఒకరు, ప్రతి రోజూ చేస్తే అసలు అసెంబ్లీలో ఎవరూ వుండరు. ఈ విధంగా రాజకీయ ఉద్దేశంతో అలిగేషన్స్ చేస్తూ పోతే ఎవరూ వుండరు ఇక్కడ. వాళ్లుకూడా వుండరు రేపుపొద్దున. ఆ విధమైన కార్యక్రమాలు తీసుకోకూడదు. ఈ రోజు ఇక్కడ మేముండొచ్చు. పది సంవత్సరాల తరువాత కమ్యూనిస్టు పార్టీ వాళ్లు వుండొచ్చు. కాని మేం చెప్పేదేమంటే కేవలం అలిగేషన్స్ పైన ఈ విధమైన డిమాండ్ చేయడం సరికాదని తెలియజేస్తున్నాను. నేను కోరేదేమంటే వాళ్లందరూ తమ తమ స్థానాల వద్దకు వెళ్లాలని కోరుతున్నాను. క్వశ్చన్ అవర్ తీసుకోండి. దాని తరువాత ఇమ్మీడియట్‌గా పవర్ సప్లై మీద చర్చ తీసుకోండి. వారిచ్చే సజెషన్స్‌ను కూడా తీసుకుంటాం. పవర్ యుటిలైజేషన్‌ను ఏ విధంగా ఇంప్రూవ్ చేద్దామో ఆలోచన చేద్దామని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

( స్పీకర్ పోడియం వద్దనున్న తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ నినాదాలను కొనసాగిస్తూనే వున్నారు)

ఉ. 9.10

SRI D. SRIDHAR BABU: Let them go to their places. క్వశ్చన్ అవర్ తరువాత ఇమ్మీడియట్‌గా పవర్‌కు సంబంధించి చర్చ టేకప్ చేద్దాము. కంప్లీట్ చేయవలసిన అవసరం ఉంది. వారు ఇచ్చే పాజిటివ్ సజెషన్సు తీసుకుంటాము. పవర్ యూటిలైజేషన్ ఏ విధంగా ఇంప్రూవ్ చేద్దామో ఆలోచన చేద్దామని వారిని మీ ద్వారా కోరుతున్నాను.

(అప్పటికే పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు లక్ష కోట్ల ** • సహకరించిన మంత్రులను తొలగించాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR. SPEAKER: Please go back to your seats.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులచే ‘‘** మంత్రులను బర్తరఫ్ చేయాలి’’ అని నినాదాలు)

సభా సమయాన్ని మీరు ఉపయోగించుకోండి.

శ్రీ పి. కేశవ్ః ప్రజాధనం ** జరిగింది.

• Expunged as ordered by the Chair.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా........

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులచే తిరిగి అంతరాయం)

శ్రీ డి. నరేంద్ర కుమార్ః తప్పుడు జిఓలు ఇచ్చిన మంత్రులను తొలగించాలి. ఆ ** నివారించవలసిన బాధ్యత మనది.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః అధ్యక్షా........

MR. SPEAKER: On what issue Rangareddy garu. Everybody has a different issue. There are four Adjournment Motions. On what issue ……..

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు తప్పుడు జిఓలు ఇచ్చిన మంత్రులను బర్తరఫ్ చేయాలి అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

లక్ష్మీనారాయణగారు వేసిన అడ్జర్న్‌మెంట్ మోషన్ గురించి మంత్రిగారు చెప్పారు. పవర్ పైన చర్చ చేద్దామని అన్నారు. అంతేకాని మీ పేరు తీసుకురాలేదు.

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం **• అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR. SPEAKER: The House is adjourned for 15 Minutes.

(The House then adjourned at 09.14 AM)

ఉ.10.30

(THE HOUSE RE-ASSEMBLED AT 10.39 AM WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)

## సభాకార్యక్రమం

MR. SPEAKER: All the questions are postponed.

## సభా సమక్షంలో ఉంచిన పత్రం

• Expunged as ordered by the Chair.

All the Papers laid on the Table of the House are deemed to have been laid.

A copy of the Audit Report on the Accounts of the Andhra Pradesh State Financial Corporation for the year 2010-2011 as required under Section 619 (2) of the Companies Act, 1956.

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

MR. SPEAKER: All the Papers placed on the Table of the House are deemed to have been placed.

A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its Meeting held on 12th March, 2012.

MR. SPEAKER: We have sufficient scope to talk in the Demands.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి "**• మంత్రులను భర్తరఫ్ చేయాలి" అంటూ నినాదాలు చేశారు)

We must resolve this. At least, let us have a Floor Leaders Meeting on this. (INTERRPTIONS)

## సభా కార్యక్రమం

## సుప్రీం కోర్టు నోటీసులిచ్చిన మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయుట గురించి

("**మంత్రులు రాజీనామా చేయాలి, "** మంత్రులు రాజీనామా చేయాలి" "** మంత్రులను భర్తరఫ్ చేయాలి" అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు)

మీరు రైతుల ఇష్యూ పైన మాట్లాడవచ్చు, విద్యుత్ అంశం పైన మాట్లాడవచ్చు.

("ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం - ** "అక్రమ జీవోలిచ్చిన అవినీతి మంత్రులను బర్తరఫ్ చేయాలి " అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేశారు)

Please go back to your seats. పోడియం వద్దకు వచ్చి మీరు ఈ విధంగా స్లోగన్స్ ఇస్తే ఎట్లా? This is not correct. దయచేసి, మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(Members belonging to TDP were unrelenting and uninterruptedly raising slogans)

• Expunged as ordered by the Chair.

It is very unfortunate. Very unfortunate. I request all the Floor Leaders to come to my Chambers for a Meeting.

The House is adjourned for half-an-hour.

(The House then adjourned at 10.45 AM)

మ.12.10

(The House re-assembled at 12.12 p.m. with the Hon'ble Speaker in the Chair)

## సభా కార్యక్రమం (కొనసాగింపు)

### సుప్రీం కోర్టు నోటీసులిచ్చిన మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేయుట గురించి

(సభ తిరిగి సమావేశమశగానే తెలుగుదేశం పార్టీ సభ్యులు "**• మంత్రులను తొలగించాలి",
" ** మంత్రులను తొలగించాలి", "** బయట పెట్టాలి",
"** కూరుకున్న ప్రభుత్వం", "** లబ్ధి పొందిందెవరు?"
అని రాసివున్న ప్లకార్డులను సభలో ప్రదర్శిస్తూ స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

(స్పీకర్ పోడియం వద్దకు వెళ్లాక తెలుగుదేశం పార్టీ సభ్యులు పై ప్లకార్డులను ప్రదర్శిస్తూ
"** మంత్రులు రాజీనామా చేయాలి",
"** మంత్రులు రాజీనామా చేయాలి", "అక్రమ జీఓలు ఇచ్చిన ** మంత్రులను బర్తరఫ్ చేయాలి"
"ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – **",
"ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – **" ,
"** మంత్రులను బర్తరఫ్ చేయాలి", ** మంత్రులను బర్తరఫ్ చేయాలి,
"** మంత్రులను బర్తరఫ్ చేయాలి" అని నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: After the Floor Leaders' meeting, the Government had said that they will definitely respond after receiving a copy of the notice. Let the Business of the House go on. నోటీస్ అందాక స్పందిస్తామని ప్రభుత్వం నుంచి వాళ్లు కబురు చేశారు. దయచేసి సహకరించండి. Once they get a copy of the notice, they will respond. Till then, let us go on with the Business of the House. Please call back your Members. Please co-operate.

---

• Expunged as ordered by the Chair.

(స్పీకర్ పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు పై ప్లకార్డులను ప్రదర్శిస్తూ
"** మంత్రులు రాజీనామా చేయాలి", "** మంత్రులు రాజీనామా చేయాలి",
"అక్రమ జీఓలు ఇచ్చిన ** మంత్రులను బర్తరఫ్ చేయాలి"
"ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం –** రాజ్యం, ** రాజ్యం,,
"ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – ** రాజ్యం, ** రాజ్యం" ,
"** మంత్రులను బర్తరఫ్ చేయాలి", ** మంత్రులను బర్తరఫ్ చేయాలి,
"** మంత్రులను బర్తరఫ్ చేయాలి" అని నినాదాలు చేయసాగారు)

No slogans here. Try to maintain the dignity of the House. Leave it at that. Please go back to your seats.

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః అధ్యక్షా,

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః సార్, రంగారెడ్డి గారికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ ః మీరందరు సహకరిస్తే గదా ఆయన మాట్లాడగలిగేది? పోడియం దగ్గర మీరు స్లోగన్స్ చేస్తుంటే గౌరవ సభ్యులు ఎట్లా మాట్లాడగలుగుతారు?

(ఈ సందర్భంలో పోడియం వద్దనున్న టిడిపి సభ్యులు తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః అధ్యక్షా, రెండు సార్లు సభ వాయిదా పడిన తరువాత తమరు ఫ్లోర్ లీడర్స్‌ని మీటింగ్‌కి పిలిచి మా అభిప్రాయాలను తీసుకోవడం జరిగింది. మేము ఒక్కటే కోరుతున్నాం. కనీసం అసలు రాజీనామాలు చేస్తారా, లేదా అనే విషయాన్ని వాళ్ల విజ్ఞతకు వదిలేస్తున్నాం. మేము అడిగేదేమంటే కనీసం ఆ 26 జీఓలకు సంబంధించిన ఫైల్స్ అన్నీ తమరి దగ్గర పెట్టమని చెప్పండి. తరువాత దానిపైన చర్చించడానికి కూడా తమరు ఏ తేదీ, ఏ సమయం అనేది నిర్ణయిస్తే ఆ రోజు చర్చించడానికి మేము ముందుకు వస్తాం. ఆ రకమైన పద్ధతుల్లో ప్రభుత్వం నుంచి ముందుకు రాకపోతే ఎలా? అవేమన్నా రహస్యమైన డాక్యుమెంట్లా? ప్రజలకు జవాబుదారీతనంగా ప్రభుత్వం గానీ, మన సభ గానీ ఉండాలి. మన విషయంలో సబ్–జ్యుడిస్ అని చెప్పడం కేవలం తప్పించుకోవడానికి చెప్పేది తప్ప ఇంకొకటి కాదు. మేము అడిగేది న్యాయమైన విషయం అడుగుతున్నాం. దయచేసి ఆ 26 జీఓలకు సంబంధించిన ఫైల్స్ అన్నీ తమరి దగ్గర పెట్టమని చెప్పండి. దాని మీద చర్చించడానికి మీరు ఒక టైమ్ నిర్ణయించండి. ఆ రకంగా గవర్నమెంటుని ఆదేశించాలని నేను కోరుతున్నాను.

MR.SPEAKER: Leave it at that.

(INTERRUPTIONS)

I was given to understand that Julakanti Ranga Reddy garu will speak on all your behalf. That is the reason, I have an opportunity to him.
అందరి తరపున రంగారెడ్డి గారు మాట్లాడతారని మీరు చెప్పారు.

SRI P.ASHOK GAJAPATHI RAJU (Vizianagaram): Sir, we are not disputing Sir, we are not disputing that. The thing is that there is crises of confidence. Now, we are not a Court of Law. We are not here to tell someone that this fellow is innocent. Sir, the Government all the day is responsible to this august House. This House is a Constitutional creature and it has to work according to the Constitution of India. When the Leader of the House who happens to be the Chief Minister claims that he is running a clean Government and running it for some time and CBI and ACB and all other machineries are coming up with so many things which reduce the confidence of the people, no G.O. gets cancelled, no order for recovery of money is made sir. These things that don't enhance the people's confidence. This House is responsible to the people . It has to behave in a responsible manner. The Government is responsible. What the Government is saying on the Floor of the House throughout the Session that they have elected by the people? True sir. Majority here makes the Government. You are sworn by the Constitution of India. Your duty makes to implement the Constitution of India in a letter and spirit. We want the Government to come out . Be transparent. Take action against all those who are dishonest. The Ministers who are expected to be above that. They have to behave in a responsible manner. That's why the other day, when you have given me an opportunity I have asked through you to the Chief Minister either the Ministers resign or he has to rise to the occasion . Sir, nothing happens here. Sir, we are given list saying that it is sub-judice. We are not talking about the merits of the discussion. We want this Government to behave like a responsible Government, which it is not doing. That is unfortunate thing sir. We want this Government to be a transparent Government which it is not doing sir.

మ.12.20

శ్రీ డి. శ్రీధర్‌బాబుః స్పీకర్ సార్, నిన్న, ఇవాళ మీరు చూస్తూనే వున్నారు. ప్రత్యేకంగా వారిని కూడా కోరుతున్నాం. ఎందుకంటే స్పెషల్ లీవ్ పిటీషన్ మేరకు వచ్చిన ఆర్డర్‌ని సభ దృష్టికి కూడా తీసుకువస్తున్నాము. కేవలం issue notice అని వుంది.

SRI. P. ASHOK GAJAPATHI RAJU: You are going into technical terminology.

SRI. D. SRIDHAR BABU: No Sir. We are responsible to the House. I will come down to your point here. సార్, స్పెషల్ లీవ్ పిటీషన్ మేరకు ఆ ప్రైవేటు ఇండివిడ్యువల్ వేసిన పిటీషన్లో ప్రేయర్ ఏముంది, ఆ ప్రేయర్ పరంగా ఈ రోజు the cope of enquiry before the Supreme Court is the correctness of the orders of the Special Court. స్పెషల్ కోర్టు ముందు ప్రైవేట్ పర్సన్ స్పెషల్ లీవ్ పిటీషన్ వేసినప్పుడు సిబిఐ స్పెషల్ కోర్టు డిస్మిస్ చేయడం జరిగింది. ఎందుకు డిస్మిస్ చేయడం జరిగిందో కూడా ఆ ఆర్డర్స్‌లో చెప్పడం జరిగింది. సిబిఐ ఒక ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీ.

(టిడిపి సభ్యులు శ్రీ ఎం. లింగారెడ్డి గారు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

MR.SPEAKER: Please sit down.

శ్రీ డి. శ్రీధర్‌బాబుః ఈ రోజు జనరల్‌గా, నార్మల్‌గా వారు ఎంక్వైరీ చేస్తున్నప్పుడు ఇతరుల వల్ల ఈ course of investigationలో ఇబ్బంది కలుగకూడదని సిబిఐ స్పెషల్ కోర్టు డిస్మిస్ చేయడం జరిగింది. సిబిఐ కోర్టు డిస్మిస్ చేసిన తరువాత ప్రైవేట్ పిటీషనరు హైకోర్టుకు వెళ్లడం జరిగింది. హైకోర్టులో ఇచ్చిన నిర్ణయం మేరకు ఆర్డర్ మేరకు డివిజన్ బెంచ్‌కు వెళ్లే అవకాశం వుంది. ఈ రోజు సిబిఐ అనేది ఒక ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీ, వాళ్లు అన్ని కోణాల్లో ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారని చెప్పడం జరిగింది. అ ప్రైవేట్ పిటీషనర్ కూడా ఎస్ఎల్‌పికి వెళ్లడం జరిగింది. ఎస్ఎల్‌పికి సంబంధించి నిన్న వారు చెప్పినదానికి issue notice అని వుంది. Notices కూడా కాదు. Issue notice అని వుందని నేను మరొక్కసారి చెబుతున్నాను. Issue of notice on the scope of enquiry before the Supreme Court is the correctness of the orders of the Special Court. అన్నప్పుడు ఎవరికి నోటీసు వెళుతుంది? ఆ నోటీసులో వున్న అంశమేమిటి? అవన్నీ కూడా సుప్రీంకోర్టు ఇచ్చిన నోటీస్ చదవకుండా గౌరవ సహచర మంత్రులపైన, అఫీషియల్స్‌పైన వారేదో తప్పు చేసినట్లు, వాళ్లు ఈ రోజు ఆవిధంగా కళంకిత మంత్రులని మాట్లాడటం సరైంది కాదు. ఈ రోజు మేం చెబుతున్నాం. ఈ ప్రైవేట్ ఇండివిడ్యువల్ ఏ ఆర్డర్‌పైన కోర్టుకు వెళ్లారు? స్పెషల్ కోర్టు ఇచ్చిన ఆర్డర్ మేరకు హైకోర్టుకు వెళ్లడం జరిగింది. హైకోర్టు ఇచ్చిన ఆర్డర్ మేరకు ఆ ఆర్డర్‌ని చాలెంజ్ చేసి వెళ్లడం జరిగింది. అయితే సుప్రీంకోర్టు ఎవరికి నోటీసులిచ్చింది? వారు నోటీసివ్వడం జరిగితే పిటీషనర్ ప్రే చేసిన అంశం మేరకు ఎందుకు మీరు అలా చేయలేదని వారిని అడగడం జరుగుతుంది. మాకు తెలిసినంతవరకు after due deliberations, the Supreme Court of India will come to a conclusion.

(ఈ దశలో కొందరు తెలుగుదేశం సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ స్థానాలను విడిచి స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు)

ఇలాంటి సందర్భంలో రాజకీయం చేద్దామనే ఉద్దేశంతో కేవలం తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వారు ఈ రోజు మంత్రులకు సంబంధించి ఈ విధంగా మాట్లాడటం, ప్లకార్డులు తీసుకురావడం సరికాదు. ఈ రోజు సుప్రీంకోర్టులో వున్న అంశంపై నేను మరొక్కసారి చెబుతున్నాను. మేము లీగల్ ఎక్స్‌పర్ట్స్‌తో కూడా మాట్లాడటం జరిగింది.

(పోడియం వద్ద నున్న తెలుగుదేశం సభ్యులు ' **• మంత్రులను బర్తరఫ్ చేయాలి ' అంటూ నినాదాలు చేయసాగారు)

మరి మీక్కూడా తెలుసు అధ్యక్షా. ఇది సబ్ జ్యుడిస్ ఇష్యూ. ఎంక్వైరీలో వున్న అంశమిది. దాన్ని ఇన్‌ఫ్లుయెన్స్ చేసే కార్యక్రమం చేయవద్దని వారిని కోరుతున్నాము. దయచేసి దీన్ని రాజకీయం చేయొద్దు. అశోక్ గజపతి రాజు గారు కూడా చెబుతున్నారు – This Government is responsible to this House. We stand by it. We are going to prove that it is a clean Government. At any cost we will see that whatever steps we are initiating, we will reflect on the people that this Government is a fair Government and very transparent Government. This Government works for the people దయచేసి నేను వారిని కోరుతున్నాను. సుప్రీంకోర్టు issue notice అనే రెండు పదాలను వారు తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసి, మంత్రులపై అభియోగాలు చేసే కార్యక్రమం చేస్తున్నారు. అలిగేషన్ చేయొద్దని కోరుతున్నాను.

ఒకసారి జ్ఞాపకం చేసుకుంటే, వారికి కూడా తెలుసు. వారి నాయకులకు కూడా కోర్టు నోటీసులివ్వడం జరిగింది. అయినా మేం దాన్ని ఈ రోజు ఇష్యూ చేయడం లేదు. కోర్టు నోటీసిస్తే ఆపోజిషన్ లీడరు గారు రాజీనామా చేశారా సార్? ప్రజలకు అక్కౌంటబుల్‌గా వున్నారా? ఈ రోజు ఎవరో చేసిన అలిగేషన్స్‌పైన సుప్రీంకోర్టు ఈ రోజు మంత్రుల గురించి ప్రస్తుతానికి ఏం మాట్లాడకున్నా, మేం మాత్రం మాకు నోటీసు అందిన తరువాత మాట్లాడటం జరుగుతుంది. ఈ రోజు correctness of the orders of the CBI by the Supreme Court is put into question. On that question, the Hon'ble Supreme Court had issued a notice. What are the contents of the notice? It is not clear. We will answer to this House after we get proper details of the contents of the notice. As of now, we think it is clear. చాలా స్పష్టంగా వుంది. సిబిఐ స్పెషల్ కోర్టు ఇచ్చిన ఆర్డర్స్, హైకోర్టు ఇచ్చిన ఆర్డర్స్ మేరకు దానిపైన ఆ ప్రైవేట్ పిటీషనరు స్పెషల్ లీవ్ పిటీషన్‌కు వెళ్లడం జరిగింది. ఆ ప్రైవేట్ పిటీషనరు ప్రేయర్ పరంగా కూడా ఈ రోజు సిబిఐ స్పెషల్ కోర్టు ఇచ్చిన ఆర్డర్స్ మేరకు వారు ప్రశ్నించడం జరిగింది, దాని మేరకు నోటీసులివ్వడం జరిగిందనంటే, ఏ కోణం నుండి ఆలోచన చేసినా ఆ ఆర్డర్స్‌ని క్వశ్చన్ చేశారు. ఆ ఆర్డర్స్ పరంగా సరైన సమాధానం చెప్పడానికి అవకాశముంటుంది. ఆ అవకాశం తీసుకుని ఇన్వెస్టిగేటివ్ ఏజెన్సీకి ఇస్తారో, ఇతరులకిస్తారో చూద్దాము.

• Expunged as ordered by the Chair.

ఇంకా సమయం కూడా వుంది. దీన్ని అనవసరంగా రాజకీయం చేయొద్దండీ. కేవలం బురద చల్లడానికి వారు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు. ఖచ్చితంగా, స్పష్టంగా చెబుతున్నాను. ఈ రోజు మేం చెబుతున్నాం, నిన్న కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ మంత్రులు చెప్పారు. ఎప్పుడు ఏ అంశం ఎంక్వైరీకి వచ్చినా కోర్టుకు వెళ్లేది లేదు, స్టే తెచ్చుకునేది లేదని కూడా ఖచ్చితంగా చెప్పడం జరిగింది. మేము అదే స్టాండ్‌తో వున్నాం. దయచేసి ఇప్పటికీ కూడా వారిని కోరుతున్నాం. మీరు సమయమిస్తే విద్యుత్ పరంగా పూర్తి స్థాయిలో చర్చ కొనసాగించుకుని, వారిచ్చే సలహాలు కూడా పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళ్లడం జరుగుతుందని మీ ద్వారా వారికి మనవిచేస్తున్నాను.

(తిరిగి తెలుగుదేశం సభ్యులు **• మంత్రులను బర్తరఫ్ చేయాలంటూ నినాదాలు కొనసాగించారు)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి)ః సార్, మైకివ్వండి సార్.

MR. SPEAKER: Unless they get notice, they cannot respond. The Government is very clear and give them an opportunity.

శ్రీ డి. నరేంద్ర కుమార్ః సార్, నోటీసులు ఎవరికిచ్చారు సార్? ఈ మంత్రులకు ఇవ్వలేదా సార్?

శ్రీ వట్టి వసంత కుమార్ః సార్, నాకు మైకివ్వండి సార్....

(తెలుగుదేశం సభ్యులు ' వట్టి మాటలు కట్టిపెట్టోయ్.. వట్టి మాటలు కట్టిపెట్టోయ్..' అంటూ నినాదాలు చేశారు)

MR. SPEAKER: Please call back your members... Let's go on into the Business. దయచేసి సహకరించండి. మనకు విద్యుత్‌పైన చర్చ వుంది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైన మనం మాట్లాడుకోవచ్చు. సభా సమయాన్ని మీరు ఉపయోగించుకోండి, వృథా ఎందుకు చేసుకోవాలి?

('** బాబోయ్.. ** ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం ... ** రాజ్యం, ** రాజ్యం ' అంటూ తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

Please sit down. You must cooperate. You must cooperate.

• Expunged as ordered by the Chair.

శ్రీ పి. కేశవ్ః సుప్రీంకోర్టు ఏం చెప్పిందనేది కాదు. ప్రభుత్వం ఏం చేస్తున్నదనేది అడుగుతున్నాను. 6 సంవత్సరాలు....

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః సభ సజావుగా జరగడానికి మీరందరూ కూడా ప్రయత్నించాలి, సహకరించాలి. సభ జరిటగినప్పుడు మీరు చర్చించండి.

(అంతరాయం కొనసాగింది)

12.30

MR.SPEAKER: Please call back your Members. Let us go on with the business of the House.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నిలబడి ' అవినీతి మంత్రులను.. బర్తరఫ్ చేయాలి ' అంటూ నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: మీరు పోడియం దగ్గర స్లోగన్స్ చేస్తే ఎట్లా? దయచేసి స్లోగన్స్ చేయొద్దండి. పోడియం దగ్గర అట్లా స్లోగన్స్ చేస్తుంటే ఎట్లా? Call back your Members. This is not proper. This is not correct. సభ జరిగితే మీరు చర్చించుకోవచ్చు. మీరు అడగాలనుకొంటున్న విషయాలను ప్రభుత్వాన్ని అడగవచ్చు.

(అంతరాయం)

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః (మైక్ లేకుండా) ఆ జీఓలకు సంబంధించిన ఫైళ్లను మీ ముందు పెట్టమనండి సార్.

MR.SPEAKER: I understand your anguish. Please sit down. సభ నడపాలా లేదా చెప్పండి. ఈ విధంగా సభా సమయాన్ని మనం వృధా చేసుకుంటుంటే... Please sit down. Please co-operate.

(అంతరాయం)

MR.SPEAKER: I have tried long enough. If you are not willing, I cannot help it.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నిలబడి ' 26 జీఓల ఫైళ్లను.. బయట పెట్టాలి ' అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ పయ్యావుల కేశవ్ ః(మైక్ లేకుండా) మైక్ పర్మిషన్ ఇవ్వండి సార్. మా వాదన ఏమిటో ప్రజలకు చెప్పుకోనివ్వండి సార్. మా వాదనను వినిపించాల్సిన అవసరం ఉందా లేదా?

MR.SPEAKER: I have given an opportunity. అందరి తరపున ఆయన మాట్లాడతారు కాబట్టి, ఆయనకు అవకాశం ఇచ్చాను. ప్రభుత్వం తరపున కూడా చెప్పారు కదా!

(అంతరాయం)

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః (మైకు లేకుండా)26 జీఓలు ఉన్నాయి సార్. ఏ తప్పు చేయనప్పుడు ఆ 26 జీఓలకు సంబంధించిన ఫైళ్లను సభ ముందు పెట్టమనండి సార్.

మిస్టర్ స్పీకర్ ః నోటీసు వచ్చిన తర్వాత ప్రభుత్వం తరపున నుంచి స్పందిస్తామని చెబుతున్నారు కదా!

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ సభాపతి పోడియం వద్ద నిలబడి ' '**• రాజ్యం '** రాజ్యం ' అంటూ నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: The House is adjourned to meet tomorrow at 9.00 a.m.

(The House then adjourned at 12.35 p.m. to meet tomorrow at 9.00 a.m. i.e.,Wednesday, the 14th March, 2012.)

• Expunged as ordered by the Chair.